వ్యక్తులు:

# మా జాన్

* యం. హనుమంతరావు *

నేను వ్రాసే ప్రతి విషయములోను "మా" అని వుపయోగించుటవలన నే నెప్పుడూ నాకు సంబంధించిన వారి విషయముల గురించియే వ్రాయుచుందునని మీరు తలంచి, నా రచనలను ఈర్ష్యాభావముతో చూడవచ్చు. ఆ విధముగా తలంచుట సమంజసమైనది కాదని గట్టిగా బల్లగుద్ది చెప్పతాను. ఏలనంటే, మనము బ్రిటిష్ డిమాక్రాటిక్ పరిపాలనా విధానములో నున్నాము గదా! సమానత్వము, సౌభ్రాతృత్వము, స్వాతంత్ర్యము—ఈ మూడు దాని ముఖ్యాశయాలని అందరికీ తెలిసిన విషయమే. మనము మనస్పూర్తిగా సర్వమానవులను సమానముగా చూచినను, చూడకపోయినన్ను, లోకమును సంతృప్తి పరచుటకై, ప్రతివారిని "వీరు మావారు—అంటే మా భర్తగారని కాదు, మా మిత్రుడు, లేక సంబంధీకుడు, లేక నాతో సమానుడు" అని పైకి చెప్పాలి గదా!

"మా" అని వుపయోగించుట కింకొక ముఖ్య కారణమున్నది. కథలు వ్రాసేవారు, తామెవ్వరినీ గురించి వ్రాయుచున్నారో, వారికెట్టి అన్యాయం జరుగకుండా వ్రాయాలంటే, తనకు సంబంధీకుని గనో, లేక మిత్రునిగనో, భావించి వ్రాయాలన్న విషయము మీకు తెలిసినదే గదా! కాబట్టి 'మా' యని వుపయోగించుటనుగూర్చి కినుక వహించరని నమ్ముచున్నాను.

మా జానూ, నేనూ, వొకే ఆఫీసులోపనిచేయుచున్నాము. కాలము గడచిన కొలదీ, పరిచయమల్లా స్నేహితముగా మారింది. అందువల్ల నేను, మా జాన్ యింటి కప్పుడప్పుడు వెళ్ళి వచ్చుట జరుగుతున్నది. దానితోపాటు వొకరి విషయముల నొకరికి చెప్పుకొనుట మా కలవాటయింది. కాబట్టి నా స్నేహితునకు సంబంధించిన సద్గుణములన్నియు మీకుచెప్పి, మిమ్మలను నా మిత్రుని చెలిమికై ఆశించువారినిగను, అతని పద్ధతుల నలవర్చుకొను వారినిగనుచేసి, అతని యందలి వాత్సల్యమును రుజువుచేసి కొనుటకుప్రయత్నముచేయుచున్నాను.

మా మిత్రునకు రెండు నేత్రములున్నవి—ఒకటి మానవమాత్రులను చూచుటకై, రెండవది భగవానుని సర్వకాల సర్వావస్థలందుదర్శించుటకై, నియోగింపబడినవి.

మా మిత్రుని శుభ్రత, శాస్త్రీయత, వర్ణనాతీతము. ధరించిన సూటును పదహారు రోజులు మొదలుకొని, పంతొమ్మిది రోజులవరకు వుపయోగించుతాడు. అప్పటికీ మార్చుట కవసరము లేకపోయిననూ, లోకమును సంతృప్తిపరచుటకై మార్చుతాడు. ఆఫీసునుండి, యింటికి వెళ్ళగానే, అతనిభార్య యొక్క తెల్ల చీరె ముక్కను, యింట్లో ధరించుతాడు. అందువల్ల ఆ సూట్ మాయనే మాయదు. మా మిత్రుడు నోటిలోని పండ్ల విషయమై అతి జాగ్రత్త తీసికొంటాడు. బ్రష్ నుపయోగించుతే చిగుళ్ళు చెడిపోతాయని టూత్ పేస్టు నుపయోగించడు. కచ్చికనుగాని, పండ్లపొడిని గాని ఉపయోగించుతే పన్నులపైనున్న నున్నటి పొరపోతుందని, దంతధావనము మానివేశాడు.

మా మిత్రుడు శిష్టాచార్యుడు. బైబిల్‌ను ప్రతి ఆదివారము పఠించుతాడు. అతని భార్యా శిరో

జమున
మూలికామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, మొదలయిన చర్మవ్యాధులను మాన్పుటలో అసమానమై, హిందూదేశ మంతటా ఖ్యాతిగాంచినది, అన్నిచోట్ల దొరుకును
పెద్దడబ్బీ రు. 0-12-0 చిన్న డబ్బీ రు. 0-2-6
తయారుచేయువారు:
పి. కె. కెమికల్ వర్క్సు, గుంతకల్ (ఇండియా)

మణి సామాన్యముగా వుదయము తొమ్మిది గంటలకు లేస్తుంది. వంట పూర్తియగు నప్పటికి పన్నెండున్నరకు తక్కువగాదు. అందువల్ల, మా మిత్రుని ఆకలి మండిపోతూవుంటుంది. వాళ్ళది కాముక పరిణయం అగుటచేత, అతడు తన భార్యను పన్నెత్తిమాట మాట్లాడక, బైబిలును భోజనమునకై పిలుపువచ్చునంతవరకు పఠించుతాడు.

మా మిత్రుడు తన భార్యకెట్టి కష్టమును కలుగచేయుడు. వారున్న యింటికీ, బావికీ, వంద గజముల దూరమున్నది. అందువల్ల తానురోజూ స్నానముచేసిన నీరక్కువ తీసికొని రావలసి వస్తుందని, ఆదివారము మాత్రము చేస్తాడు, ఆ రోజున వీలు పడకపోయిన ఆ పై ఆదివారమునకు వాయిదా వేస్తాడు.

మా మిత్రుని భార్య వుదయము తొమ్మిది గంటలకు లేస్తుందని యింతకు ముందేచెప్పినాను. ఆమెకు నిద్రాభంగం చేయటాని కతని మనస్సు సమ్మతించదు. అందువల్ల తాను వుదయం ఏడుగంటలకే లేచి, వంటచేసి, తాను తిని, తనభార్య నొక్కసారి ముద్దాడి ఆఫీసుకు పోతాడు.

మా జాన్ నవయవ్వనుల సౌందర్య పిపాసను ఖండించుతాడు. "అందం అంటే చర్మంయొక్క అందమేగా అని అతని సిద్ధాంతము దాని ప్రకారము తన రంగునుగాని, తనభార్య రంగునుగాని, చూచి ఏవగించుకొనకపోగా, నీగ్రోలను ప్రేమించుతాడు.

మా మిత్రుడొకసారి అరువది రెండు అణాబిల్లులు, ఆఫీసుపనికొరకు తెచ్చాడు. వాటిమొత్తమెంతయని నన్ను నేను ప్రశ్నించుకొనుచుండగా, 3 రూపాయల పదునాలు గణాలని, భాగారింపు తీసివేతలతో, అవసరము లేకుండానే, నా నోటిలోని మాట పూర్తిగా బయటకు రాక ముందే చెప్పేశాడు. నాకు విచిత్రమైంది. ఇంత త్వరితముగా యెట్లాగు చెప్ప గలిగావని వెంటనే ప్రశ్నించాను. "ఏమనుకున్నావు? నేను గణిత విద్వాంసుణ్ణి అని వెంటనే, సమాధానమిచ్చాడు. అతనన్న ఈ మాటలు నిజమేను. అయిదు అరటావులమీద, వొక్కొక్క కాగితముమీద, యిరువది మొత్తము చొప్పున, కూడమని యిస్తే, మూడు తప్పులకు మించకుండా, నలభై నిమిషాలలో కూడ్తాడు.

మా జాన్ తెనుగువాడైనప్పటికీ తెనుగంటె అమిత అసహ్యము. దానిలో మృదుత్వములేదని రుజువు చేస్తాడు. అందువల్ల ఇంగ్లీషులో కర్త ఏకవచనముగా, క్రియ బహువచనముగా మాట్లాడ నన్నా మాట్లాడుతాడుగాని తెనుగులో మాత్రము బయటెక్కడగూడ మాట్లాడడు.

మా జాన్ సేమనలు వార్ ప్రింట్ వారి మతస్థుడు. నా భార్య చనిపోయినదని నేను విచారించుచుండగా, "చనిపోయిన వారిని గురించి, ఎందుకు విచారిస్తావు? నీభార్య చనిపోవుట నీమేలునకే. నీవు నీ భవితవ్యమునకై, ఎక్కువ డబ్బును దాచిపెట్టుకోవచ్చు" నని ఓదార్చాడు. అందులకు కృతజ్ఞతా సూచకముగా, అతనిభార్యను అతని ఆ తగారింట్లో, జీవితాంతమువరకు ఒదలివేసి డబ్బునుపోగుచేయమని చెప్పాను. కాని యిప్పటివరకు నా మిత్రుడు నా సలహాను ఆచరణలో పెట్టలేదు, పెట్టే సూచనలేమియు లేవు.


## ఆనందవాణి

★

రచయితలు చాలామంది తాము పంపించే రచనలు ప్రకటింపబడతాయో లేదో తెలియక చాలా తహతహపడుతూ వుంటారు.

మీ రచనలతోబాటు పోస్టుబిళ్ళలు కూడా పంపిస్తే సాధ్యమైనంతత్వరలో, ప్రకటించేదీ లేనిదీ తెలియబరుస్తూ, ప్రకటించడానికి వీలులేనియెడల సదరు రచనలు త్రిప్పి పంపబడును.

ఆనందవాణికి ఏజంట్లు, చందాదార్లు మొదలయినవారు పంపించే మనియార్డర్లు వ్యక్తులపేర గాకుండా "మేనేజరు, ఆనందవాణి, నెం. 12, తంబుచెట్టి వీధి, మద్రాసు" అని వ్రాసి పంపవలెను.